


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
ఆదివారం | 25 మే 2025
పేజీలు 8






- ప్రతిరోజు ఈ వేధింపులు భరించలేక ఉన్నా...
- భూమి నా పేరుతో ఉన్న హక్కు లేకపోవడం ఏమిటో!
- తన మరిది కుటుంబ సభ్యులుతో తనకు ముప్పు ఉంది
- ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా తిరిగి నాపై దాడి చేస్తున్నారు...
- ఆలం ఆది లక్ష్మమ్మ...

# నా భూమి నాకు ఇప్పించండి సారు...



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** తన భర్త పేరుతో ఉన్న భూమిని తన పేరుపై మార్చుకున్నాను కానీ ఆ భూమిపై తనకు ఎటువంటి హక్కు లేకుండా తన మరిది ఆలం చిన్న చెంగయ్య, అతని కొడుకు బాబు ప్రసాద్ వేధిస్తున్నారని, గతంలోనే వీరిపై ఫిర్యాదు చేయగా తమ కోర్టులో తేల్చుకుంటామని చెప్పి తిరిగి తాము భూమికి చుట్టూ ఏర్పాటు చేసుకున్న కంచెను తొలగించి తమపై వేధింపులకు గురి చేస్తున్నారని పుల్లంపేట మండలం ఎగువ రెడ్డి పల్లికి చెందిన ఆలం ఆది లక్ష్మమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. శని వారం ఆమె పుల్లంపేట పోలీస్ స్టేషన్ నందు తను వేసుకున్న కంచెను తొలగించారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళ్ళగా ఆదిలక్ష్మి అనే మహిళ తన భర్త పేరు మీద ఉన్న భూమిని తన భర్త మరణించడంతో తన పేరుతో ఆన్లైన్ మార్చుకున్నది. అయితే తన భర్త బతికి ఉన్న సమయంలో అతని తమ్ముడు తో కలిసి ఇదే భూమిలో వ్యవసాయం చేస్తుండడం తో ఇప్పుడు ఆ భూమిలో తనకు భాగంగా తన మరిది కోరడం ఎంతవరకు సమంజసం అని, గతంలోనే సదరు భూమిని బ్యాంకులో తాకట్టు పెట్టి ఉంటే, తాకట్టు విడిపించేందుకు వేరొకరి దగ్గర అప్పుచేసి వారికి ఈ భూమిని అప్పజెప్పారని, అయితే ఆ భూమిని తిరిగి తమకు కావాలని సదరు వ్యక్తికి దాదాపు 7 లక్షల రూపాయలు డబ్బు కట్టి మరీ భూమి నీ తాను దక్కించుకున్నానని, మరి వారు వేరొకరికి అమ్మేసిన భూమి తాను కొనుక్కుంటే తిరిగి మిగతా 2లో

## తంబళ్లపల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే

# నా జీవితాశయం

**-మినీ మహానాడులో అభివృద్ధి పనుల తీర్మానం. "దాసరిపల్లి జయచంద్రారెడ్డి"**

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** తంబళ్లపల్లె నియోజక వర్గం దశాబ్దాలుగా అన్ని రంగాలలో వెనుకబడిందని తంబళ్లపల్లె అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా జీవిత లక్ష్యమని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డి హర్ష ద్వానాల మధ్య ప్రకటించారు. శనివారం ములకలచెరువు కేజీఎన్ ఫంక్షన్ హాల్ లో మినీ మహానాడు వేలాదిమంది కార్యకర్తలతో అట్టహాసంగా ప్రారంభమైంది. తొలుత పార్టీ జెండా ఆవిష్కరణ గావించి అనంతరం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి తంబళ్లపల్లె నియోజకవర్గం లో మృతి చెందిన టిడిపి కుటుంబ మిగతా 2లో





# మహానాడు కార్యక్రమానికి టిడిపి కుటుంబ సభ్యులందరూ హాజరు కావాలి

- కడపలో మొదటిసారిగా మహానాడు భారీ బహిరంగ సభ
- రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి చర్యలు
- ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి
- ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చడం జరుగుతుంది
- రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా రాయచోటి అభివృద్ధి
- రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

2లో



## తంబళ్లపల్లెను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా జీవితాశయం

**(మొదటి పేజీ తరువాయి)**సభ్యులకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె అభివృద్ధి కోసం ప్రతి తెలుగుదేశం కుటుంబ సభ్యుడు కలసి రావాలని ఐకమత్యంతో భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళదామన్నారు. తంబళ్లపల్లె అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చాడని ప్రతి సమస్యను పరిష్కరించడానికి కూటమి నాయకుల సమన్వయంతో నా పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.

**హంద్రీనీవా, వ్యవసాయానికి పెద్దపీట**

తంబళ్లపల్లె నియోజకవర్గానికి హంద్రీనీవా సాగునీరు అందించి తద్వారా వ్యవసాయానికి పెద్దపీట వేస్తామని పెద్దేరు ఆయకట్టు అభివృద్ధి, ముదివేడు రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు పరిహారం చెల్లింపు,చెరువుల మరమ్మత్తు లతో ప్రతి ఎకరం సాగయి హార్టికల్చర్, వ్యాపార పంటలకు ప్రాధాన్యతనిస్తామన్నారు.

**గిట్టుబాటు ధర,పారిశ్రామిక వాడలు, మహిళ, యువతకు చేయూత**

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కోసం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, నిరుద్యోగులకు ఉపాధి కోసం పారిశ్రామిక వాడలు, డ్వాక్రా మహిళలకు మైక్రో మధ్యతరగతి, చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు, యువతకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు కల్పన, బాలికల విద్యకు ప్రాధాన్యత ఇస్తామన్నారు.

**పక్కా ఇల్లు, పర్యాటకం, ఆలయాల అభివృద్ధి**

నియోజకవర్గంలోని ప్రతి పేదకు పక్కా ఇల్లు నిర్మాణం, పర్యాటక కేంద్రాలైన హార్స్లీ హిల్స్, తంబళ్లపల్లె మల్లయ్య కొండ, చెన్నకేశవ స్వామి ఆలయం, తెట్టు ఆలయం,పెద్దేరు ప్రాజెక్టుల అభివృద్ధితో పాటు పర్యాటక రంగాన్ని విస్తృతం చేస్తామన్నారు.

**టిడిపి కార్యకర్తలే నా బలం-బలహీనత, కొండంత అండ**



తంబళ్లపల్లె నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రతి కార్యకర్త నా వెంట ఉండి నడిపిస్తున్నారని వారే నాకు కొండంత అండగా నిలబడ్డారని వారే నా బలం, బలహీనత వారికోసం ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉన్నట్లు హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. అనంతరం తంబళ్లపల్లె నాయకులు సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల చిత్రపటాన్ని జయచంద్రారెడ్డికి అందజేశారు. అనంతరం జయచంద్ర రెడ్డి టిడిపి సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు.అలాగే ఈనెల 27, 28, 29 తేదీలలో అంగరంగ వైభవంగా మరియు ప్రతిష్టాత్మకంగా కడపలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని కూడా మనమంతా కలిసి పాల్గొని విజయవంతం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త గిరిధర్ రెడ్డి, రాష్ట్ర సివిల్ సర్వీసెస్ మెంబర్ పర్వీన్ తాజ్, సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, అబ్జర్వర్ గురువారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, కురబలకోట మండల పార్టీ అధ్యక్షుడు వై జి సురేంద్ర, తంబళ్లపల్లె కన్వీనర్ రెడ్డప్ప రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కె.వి రమణ, విశ్వనాథరెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రగుడి సురేష్, మస్తాన్ రెడ్డి,సురేంద్ర నాయడు,మాజీ కన్వీనర్ ప్రసాద్, గంగాధర్, శ్రీనివాసుల రెడ్డి, సంపతి కోట కిట్టన్న, ఓబులేసు, రాఘవరెడ్డి, తిమ్మ రాయుడు, బి కొత్తకోట లోకనాథ్ రెడ్డి, గంజి మోహన్, గూడే శ్రీనివాసులు, భూసా చంద్రమోహన్, మహమ్మద్ ఆసిఫ్ మస్తాన్, రియాజ్ అలీ ఖాన్, అయూబ్ భాష, కట్టా సురేంద్ర, కే నారాయణ, జి మోహన్, ఎం నాగరాజు, పి శ్రీనాథ్ రెడ్డి, జంగా రాజశేఖర్ రెడ్డి, తిమ్మ రాయుడు, డి నారాయణ, ఎస్ కాలేషా, రెడ్డి శేఖర్, కాల్వపల్లి శ్రీనివాసులు, వైజి శివ,గంగాదేవి, సిద్ధమ్మ, బేరి శ్రీనివాసులు, తరుగు శివారెడ్డి,పురుషోత్తం, వీరాంజనేయులు, ఆదిరెడ్డి, సోమశేఖర్, ఆనంద్, నరసింహులు, నియోజకవర్గంలోని ఆరు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









## మహానాడు కార్యక్రమానికి టిడిపి కుటుంబ సభ్యులందరూ హాజరు కావాలి


**గాలివీడు, మేజర్‌న్యూస్:** కడపలో జరిగే మహానాడు కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గాలివీడు మండలం, శ్రీనాథ్ కళ్యాణ మండపంలో మినీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27, 28, 29 తేదీలలో కడప పట్టణం చింతకొమ్మదిన్నె మండలం, పబ్బాపురం సమీపంలో అత్యంత ఘనంగా మహానాడు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు మరియు టిడిపి కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షల మంది టీడీపీ కుటుంబ సభ్యులు మహానాడు కార్యక్రమానికి హాజరు కావడం జరుగుతుందని రాయచోటి నియోజకవర్గం నుంచి ప్రతి ఒక్కరు మహానాడు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. రాయచోటి మీదుగా మహానాడు కార్యక్రమానికి వెళ్లే ప్రతి ఒక్కరికి రామాపురం సమీపంలో భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ పేదల పక్షపాతి అని పార్టీలో ఉన్న ప్రతి ఒక్క నాయకునికి మంచి గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఎంతో వెనుకబడి ఉన్న రాయచోటి నియోజకవర్గం ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే ఎనలేని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత వాసులు నీటి సమస్యతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా నీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో ప్రతి గ్రామంలో బోరు వేసి మంచినీటి సమస్య పరిష్కరించడం జరిగిందన్నారు. త్వరలో రాయచోటి పట్టణానికి వెలుగల్లు నీరు తెప్పించి శాశ్వత మంచినీటి సమస్య పరిష్కరించడం జరుగుతుందన్నారు. మండిపల్లి నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్ పనులు త్వరితగదన పూర్తి చేయించి ఈ ప్రాంతంలో సాగు తాగునీటి సమస్య పరిష్కరిస్తామన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చుతూ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అవ్వ తాతలకు పెన్షన్ల పెంపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.



దీంతో అవ్వ తాతల ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గ ప్రజలు రోడ్లు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నోచుకోక ఈ ప్రాంతానికి చెందిన పేషెంట్లు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కేవలం ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల కాలంలోనే ఆసుపత్రి బెడ్ల సంఖ్య పెంచి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో సిబ్బంది, వసతుల సమస్యలు పరిష్కరించి ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు గారు నిరంతరం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారని ఇలాంటి ముఖ్యమంత్రి పదికాలాలపాటు ఉండేందుకు ప్రతి ఒక్కరు ఆయనకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి టిడిపి జెండా ఆవిష్కరించారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి, మండిపల్లి రాహుల్ రెడ్డి, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నా భూమి నాకు ఇప్పించండి సారు,,,

**(మొదటి పేజీ తరువాయి)**అన్నదమ్ముల భాగస్వామ్యం, హక్కు ఎలా వస్తాయో తెలపాలని ఆమె ప్రశ్నించారు. గతంలోనే పోలీసుల వద్ద కోర్టులో విషయం తేల్చుకుంటామని, పొలంలోకి వెళ్ళము అని చెప్పి నేడు కంచను అడ్డదిడ్డంగా తొలగించి పంట సాగుకు ప్రయత్నించడం న్యాయమా అని ప్రశ్నించారు. బయట వ్యక్తులు తీసుకువచ్చి తనను బెదిరిస్తున్నాడని, ఎంత దూరమైనా వెళ్తామని హెచ్చరిస్తున్నారని, తన పేరుతో ఉన్న భూమి, తాను వేరొకరికి డబ్బులు కట్టి దక్కించుకున్న భూమి పై తనకు హక్కు కాకుండా వేరొకరికి ఎలా వస్తుందని ఆమె ప్రశ్నించారు. ప్రతిరోజు తనను వేధింపులకు గురిచేస్తూ కొందరు వ్యక్తుల ప్రోత్బలంతో తన అంతు చూస్తామని బెదిరించడంతో పోలీసులను ఆశ్రయిస్తున్నానని ఆమె తెలియజేశారు. గతంలోనే రెవిన్యూ వారు కూడా సర్వే చేసి ఇచ్చారని, ఎన్ని హక్కులు ఉన్నా 30 ఏళ్ల నుండి తమ భూమిని అనుభవిస్తూ నేడు బయటికి పోయేందుకు తన మరిదికి మనసు ఒప్పక తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు నిబంధనలమేర వ్యవహరించి నా భూమిలోకి నన్ను వెళ్లేలా సహకారం అందించాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇతరులకు అమ్మేసి చేతులు దులుపుకున్న తర్వాత వారి దగ్గర తాను కన్నా భూమిపై హక్కు కోసం తనను అడ్డు తొలగించుకునేందుకు కూడా సదరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, కావున అధికారులు తమకు తగిన న్యాయం చేయాలని ఆమె కోరారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
25 మే 2025

## ఆకస్మికంగా మృతిచందిన బోటిమీద పల్లి గ్రామ సహాయకుడు



**ఓబులవారిపల్లె మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం బోటి మీదపల్లి గ్రామ సహాయకుడు మహబూబ్ బాషా శనివారం ఉదయం అకస్మాత్తుగా మరణించినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.ఆయన మృతిపట్ల పలువురు ఓబులవారిపల్లె మండలం గ్రామ సహాయకులు సంతాపం వ్యక్తం చేశారు.మృతుడు గ్రామ ప్రజలకు ఎనలేని కృషి చేశారని వారు అన్నారు.ఆయనకు ఓబులవారిపల్లె రెవెన్యూ అధికారులు కూడా సంతాపం తెలియజేశారు.

## వైసిపి పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి వీరనాగిరెడ్డి నియామకం



**వీరబల్లి, మేజర్ న్యూస్:** వీరబల్లి మండల వైసీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి వైసీపీ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమితులైన సందర్భంగా రాజ్యసభ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు ఎంపీ మేడా రఘునాథ రెడ్డిని హైదరాబాద్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మేడా.రఘునాథ రెడ్డి తెలిపారన్నారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల కొరకు స్పెషల్ డ్రైవ్



**బి.కొత్తకోట, మేజర్ న్యూస్:** వికలాంగుల హక్కుల చట్టం - 2016 సెక్షన్ 17 అండ్31 ప్రకారం 6 నుంచి 18 సంవత్సరాల మధ్య వయస్సున్న ప్రతి బెంచీమార్క్ డిసేబిలిటీ ఉన్న బాలుడు/బాలికకు సమీపంలోని సాధారణ పాఠశాలలో లేదా తనకు నచ్చిన ప్రత్యేక పాఠశాలలో ఉచిత విద్య పొందే హక్కు కలదు.అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం మరియు ప్రభుత్వ సహాయ పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలున్న పిల్లల గుర్తింపు మరియు నమోదు కోసం డ్రైవ్ ఈ నెల మే 13 నుండి నుండి జూన్ 6వ తేదీ వరకు సర్వేను నిర్వహించడం జరుగుతోందని సహిత విద్యా సమన్వయకర్త టి.బాలాజీలు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వేలో భాగంగా బి.కొత్తకోట మండలంలోని మండల విద్యాశాఖ అధికారులు రెడ్డి శేఖర్,భీమేశ్వరాచారి సూచనల మేరకు మండలంలోని 6 నుండి 18 సంవత్సరాల గల దివ్యాంగ పిల్లలను అన్ని ఆవాస ప్రాంతాలలో సర్వేను పకడ్బందీగా చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఐఆర్పి టీచర్లు బాలాజీ,మానసలు మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారిసుబ్రహ్మణ్యం,జిల్లా దివ్యాంగుల విద్య కో-ఆర్డినేటర్ జనార్ధన్ ఆదేశాలు మేరకు మండలంలో సుడిగాలి పర్యటన చేసి దివ్యాంగ పిల్లలను గుర్తించి,వారి తల్లిదండ్రులతో వారికి విద్యతోపాటు,మానసిక చైతన్యం,ప్రభుత్వం అందిస్తున్న వివిధ సహాయ,సహకారాలు అందరికీ అందేలా కృషి చేస్తామని తెలియజేస్తూ పాఠశాలలో నమోదు కార్యక్రమం చేయడం జరుగుతోందని చెప్పారు.

## రెండు పేయదూడలకు జన్మనిచ్చిన పాడి ఆవు

**- పాడిరైతు చిట్టా గణేష్ ఇంట ఆనందం**

బి.కొత్తకోట,మేజర్ న్యూస్ : ఓ పాడి ఆవు ఒకే ఈతలో రెండు పేయదూడలకు జన్మనిచ్చింది.బి.కొత్తకోట పట్టణంలోని చిట్టా గణేష్ రెడ్డి అనే పాడి రైతుకు చెందిన ఆవు ఒకే ఈ తలో రెండు ఆడ దూడలు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా రైతు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ ఆవు రెండు పేయదూడలకు జన్మనివ్వడం ఆనందంగా ఉందన్నారు.ఇలా ఒకేసారి రెండు దూడలకు జన్మనివ్వడం చాలా అరుదుగా జరుగుతుందని,అంతేకాకుండా రెండు పేయదూడలే కావడం ఎంతో మేలన్నారు.ఈ రెండు దూడలను గ్రామస్తులు ఎంతో ఉత్సాహంగా తిలకించారు.





## దీక్షను తాత్కాలికంగా విరమింపజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసి రెడ్డి

**రైల్వేకోడూరు, మేజర్న్యూస్:** గుంజనేర్లో జరుగుతున్న ప్రొటెక్షన్ వాల్ ఉద్యమ సంఘీభావానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి విచ్చేశారు.దీక్ష చేస్తున్న డాక్టర్ సయ్యద్ అహ్మద్ ఆరోగ్యాన్ని గురించి దిగ్భ్రాంతి చెంది, వెంటనే రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి రూపానంద రెడ్డి తో ఫోన్లో సంభాషించడం జరిగింది.ఇన్చార్జి పది రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తులసి రెడ్డి కి హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ పది రోజుల వరకు దీక్షను తాత్కాలికంగా ఆపమని పది రోజుల్లోపల పనులు మొదలెట్టకపోతే రాష్ట్ర క్యాడర్ మొత్తం రైల్వేకోడూరు లో ఉండి ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని కాంగ్రెస్ పార్టీకి సమస్య చిన్నదైనా పెద్దదైనా ఒకే విధంగా ట్రీట్ చేస్తామని ఏ ఒక్క మనిషికి ముప్పు కలిగిన కాంగ్రెస్ పార్టీ సహించబోదని, వెంటనే ఇచ్చిన మాట ప్రకారం పనులు మొదలు పెట్టాలని మీడియా ముఖంగా హెచ్చరించారు.అదేవిధంగా డాక్టర్ కి జ్యూస్ ఇచ్చి దీక్షను తాత్కాలికంగా విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు ఇన్చార్జి గోశాలదేవి, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఇన్ శాంతయ్య, సిఐటియు లీడర్ సిహెచ్ చంద్రశేఖర్ , మరియు కాంగ్రెస్ పార్టీ మదనపల్లి ఇంచార్జ్ రెడ్డి సాహెబ్ , సిఐటియు లీడర్ లింగాల యానాదయ్య పాల్గొన్నారు.




# ప్రభుత్వాలు మారిన ఆగని సహజ వనరుల దోపిడీ

**-పోతుగుంట రమేష్ నాయుడు**



**రాజంపేట,మేజర్ న్యూస్:** బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన సహజ వనరుల దోపిడీలో ఎలాంటి మార్పు లేదనీ ,గత ప్రభుత్వంలో ప్రజలకు ఇసుక మట్టి అందుబాటులో ఉండేది కాదు. ఉన్న కూడా అధిక ధరకు అమ్మేవారు. కానీ కూటమి ప్రవర్తన వచ్చిన తర్వాత ఇసుకను ఉచిత చేయడం ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరం కాకపోతే మన రాజంపేటలోని బాలరాజు పల్లి ఏటి నుండి రాత్రులు పగుళ్ల నిబంధనలకు విరుద్ధంగా పదుల సంఖ్యలో పెద్ద టిప్పర్లు బెంగళూరుకు యదేచ్చగా ఇసుక తరలిపోతున్న అధికారులు కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్నారు. అలాగే మట్టి కూడా దోచుకుపోతున్నారు. సహజ వనరులు ఇలా దోచుకుపోవడం వల్ల రాబోవు తరాలకు చాలా ఇబ్బంది కడుతుంది ఇది గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. వీటన్నిటి పైన కూడా పర్యావరణ శాఖకు మరియు గ్రీన్ ట్రిబ్యునల్ కు త్వరలో బిజెపి బృందం ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదు చేయబోతున్నది. అలాగే మన ప్రాంతంలో ఎర్రచందనం దోపిడీ కూడా ఎరేచ్ఛా జరుగుతున్నది. దానికి నిదర్శనం ఈమధ్య ఒంటిమిట్ట దగ్గర దొరికిన ఎర్రచందనమే ఎక్కడ ఎర్రచందనం దొరికిన ఒక పాత లారీలో కొన్ని ముద్దులు పెట్టి ఇవి అన్ని కోట్లు ఎన్ని కోట్లు అని విలువ చేసింది. పట్టుకున్నామని చెప్పడమే తప్ప ఏ ఒక్కరి పైన బడా స్మగ్లర్ పైన చర్య తీసుకున్న పాపన్న పోలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి, ఎర్రచందనం స్మగ్లర్ యదయచ్చుగా ఎర్రచందనాన్ని తరలిస్తూనే ఉన్నారు. జిల్లా అధికారులందరికి కూడా బిజెపి చేసే విజ్ఞప్తి డిమాండ్ ఏమంటే ప్రకృతి వనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రజలతో పాటు మీ పైన అధికంగా ఉన్నది కావున మీరు చూసి చూడనట్టు అధికార పార్టీతో లాలుచబడి వ్యవహరిస్తే భవిష్యత్తు తరాలకు మీరు అన్యాయం ద్రోహం చేసిన వారుగా మిగులుతారు కాబట్టి ఇప్పటికైనా బాలరాజు పల్లి ఏట్లోయించి రాత్రులు పొగలు అధిక లోడ్లతో వెళ్తున్న లారీలను ఆపగలరని ప్రకృతిని కాపాడగలరని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ అధ్యక్షులు వివి రమణ బిజెపి రాష్ట్ర నాయకులు హిమగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## మన పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి యోగ : ఎంపీడీవో నూర్జహాన్

**వీరబల్లి, మేజర్ న్యూస్:** మన పూర్వీకులు మనకు ఇచ్చిన ఆస్తి యోగ అని యోగాను ప్రతిరోజు చేయడం వలన మనిషి ఆరోగ్యంగా ఉండటమే కాకుండా ఎలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడదని మండల అభివృద్ధి అధికారి నూర్జహాన్ తెలిపారు. శనివారం ఆమె మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మహిళలకు ఏర్పాటుచేసిన యోగ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళలకు మరియు సచివాలయ సిబ్బందికి అంగన్వాడీ సిబ్బందికి ఆశా వర్కర్లకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా యోగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మనీషా మరియు స్పెషల్ ఆఫీసర్ ఉమాదేవి, ఎంపీడీవో నూర్జహాన్, ఈవో పి ఆర్ డి మరియు వెలుగు సీసీ మరియు ఏపీవో ఉపాధి సిబ్బంది మండల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మనీషా మాట్లాడుతూ యోగా యొక్క ప్రాముఖ్యతను మన పూర్వీకులు ఇచ్చిన ఆస్తిగా భావి ంచి ప్రతి ఒక్కరు యోగా పైన దృష్టి సాదించి ప్రతిరోజు యోగా చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అందరికీ మంచి జరుగుతుందని మహిళలకు సంబంధించి ఎన్నో రకాల ఉపయోగాలు ఉన్నాయో తెలియజేసారు.

## భక్తులు కోసం కుటీరం ఏర్పాటు చేయాలని తహసిల్దార్‌కు వినతి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం లోని అన్నమయ్య నడిచిన అటవీ ప్రాంతంలో భక్తులు కోసం విలాసవంతమైన కుటీరం ఏర్పాటు చేయాలని విశ్వహిందూ పరిషత్ సభ్యులు స్థానిక తాసిల్దార్ మెహబూబ్ చాంద్ కు వినతి పత్రం అందజేశారు.కొన్ని గత సంవత్సరాలుగా భక్తులు విలాసవంతమైన కుటీరం లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని విశ్వహిందూ పరిషత్ సభ్యులు అన్నారు. కుక్కల దొడ్డి అటవీ ప్రాంతంలో 50 సెంట్లు స్థలం కొట్టడానికి కుటీరానికి కేటాయించాలని రైల్వేకోడూరు తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మెహబూబ్ చాంద్ కు విశ్వహిందూ పరిషత్ సభ్యులు, ఆర్ఎస్ఎస్ సభ్యులు వినతిపత్రం ద్వారా కోరారు.ఆమె సానుకూలంగా స్పందించిందని వారు తెలియజేశారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం
25 మే 2025

## ప్రభుత్వాలు మారిన ఆగని సహజ వనరుల (ఇసుక ఎర్రచందనం మట్టి) దోపిడీ

పోతుగుంట రమేష్ నాయుడు



**రాజంపేట,మేజర్‌న్యూస్ :** బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన సహజ వనరుల దోపిడీలో ఎలాంటి మార్పు లేదనీ ,గత ప్రభుత్వంలో ప్రజలకు ఇసుక మట్టి అందుబాటులో ఉండేది కాదు. ఉన్న కూడా అధిక ధరకు అమ్మేవారు. కానీ కూటమి ప్రవర్తన వచ్చిన తర్వాత ఇసుకను ఉచిత చేయడం ప్రజలకు ఇది ఎంతో ఉపయోగకరం కాకపోతే మన రాజంపేటలోని బాలరాజు పల్లి ఏటి నుండి రాత్రులు పగుళ్లు నిబంధనలకు విరుద్ధంగా పదుల సంఖ్యలో పెద్ద టిప్పర్లు బెంగళూరుకు యదేచ్చగా ఇసుక తరలిపోతున్న అధికారులు కళ్ళు మూసుకొని వ్యవహరిస్తున్నారు. అలాగే మట్టి కూడా దోచుకుపోతున్నారు. సహజ వనరులు ఇలా దోచుకుపోవడం వల్ల రాబోవు తరాలకు చాలా ఇబ్బంది కడుతుంది ఇది గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. వీటన్నిటి పైన కూడా పర్యావరణ శాఖకు మరియు గ్రీన్ ట్రిబ్యునల్ కు త్వరలో బిజెపి బృందం ఢిల్లీకి వెళ్లి ఫిర్యాదు చేయబోతున్నది. అలాగే మన ప్రాంతంలో ఎర్రచందనం దోపిడీ కూడా ఎరేచ్ఛా జరుగుతున్నది. దానికి నిదర్శనం ఈమధ్య ఒంటిమిట్ట దగ్గర దొరికిన ఎర్రచందనమే ఎక్కడ ఎర్రచందనం దొరికిన ఒక పాత లారీలో కొన్ని ముద్దులు పెట్టి ఇవి అన్ని కోట్లు ఎన్ని కోట్లు అని విలువ చేసింది. పట్టుకున్నామని చెప్పడమే తప్ప ఏ ఒక్కరి పైన బడా స్మగ్లర్ పైన చర్య తీసుకున్న పాపన్న పోలేదు. ప్రభుత్వాలు మారుతున్నాయి, ఎర్రచందనం స్మగ్లర్ యదయచ్చుగా ఎర్రచందనాన్ని తరలిస్తూనే ఉన్నారు. జిల్లా అధికారులందరికి కూడా బిజెపి చేసే విజ్ఞప్తి డిమాండ్ ఏమంటే ప్రకృతి వనరులను కాపాడాల్సిన బాధ్యత ప్రజలతో పాటు మీ పైన అధికంగా ఉన్నది కావున మీరు చూసి చూడనట్టు అధికార పార్టీతో లాలుచబడి వ్యవహరిస్తే భవిష్యత్తు తరాలకు మీరు అన్యాయం ద్రోహం చేసిన వారుగా మిగులుతారు కాబట్టి ఇప్పటికైనా బాలరాజు పల్లి ఏట్లోయించి రాత్రులు పొగలు అధిక లోడ్లతో వెళ్తున్న లారీలను ఆపగలరని ప్రకృతిని కాపాడగలరని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ పట్టణ అధ్యక్షులు వివి రమణ బిజెపి రాష్ట్ర నాయకులు హిమగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ, పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



**రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో ఉన్నటువంటి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు కోరారు. శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ పివి నాగేశ్వర్ రాజు ను కలిసి శాలవాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరిగిన జర్నలిస్టుల వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో సమాజ శ్రేయస్ కోసం కృషి చేస్తున్న పాత్రికేయులకు అన్ని వేళలా సహాయ సహకారాలు అందజేయాలనికోరారు. జర్నలిస్టుల వినతిపై సూపర్డెంట్ సానుకూలంగా స్పందించి పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అందించేందుకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని తెలియజేశారు. రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వసతులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెంటల్ వైద్యులు మరియు జర్నలిస్టులు త్రివిక్రమ్, సునీల్, కళ్యాణ్, శ్రీహరి,నాగేంద్రప్రసాద్,దుర్గయ్య, నరసింహ, వెంకటసుబ్బయ్య,శివపాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లారి

ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డికు ఘన స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్త గోపాల్ రెడ్డి

**కేవిపల్లి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కె.వి పల్లి మండలం వగళ్ల గ్రామం నార మాకుల మిట్టలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారిని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త వగళ్ల గ్రామం ఎక్స్ సర్పంచ్ ఎస్ గోపాల్ రెడ్డి (వగళ్ల చిన్న) పిలుపుమేరకు ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి రాకతో ఆలయ అర్చకులు ఘనంగా పూర్ణకుంభంతో సాంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. శనివారం శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగే హెూమము, అభిషేకము మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ధర్మకర్త, అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. పెద్దసంఖ్యలో భక్తాదులు నల్లారి అభిమానులు పాల్గొని మొక్కలు తీర్చుకొన్నారు.



## శిరీష విద్య అవసరాలకు 50వేలు సొంత డబ్బు ఇచ్చిన మంత్రి

గతంలో ఇచ్చిన హామీ నెరవేర్చిన మంత్రి



**గాలివీడు, మేజర్ న్యూస్ :** గాలివీడు మండలం, శ్రీనివాసపురం, నూలివీడు గ్రామానికి చెందిన రవికుమార్ యాక్సిడెంట్‌లో మృతి చెందడం జరిగింది. దీంతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గతంలో శిరీష విద్య అవసరాలకు ఆర్థిక సహాయంఅందజేస్తాననిమాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం నేడు మంత్రి శిరీష,విద్యఅవసరాలకుసంబంధించి తమసొంత నిధులు 50 వేలు క్యాష్ ఇవ్వడం జరిగింది. దీంతో రవికుమార్ కుటుంబ సభ్యులు మంత్రి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఊటుకూరు అంకాలమ్మ తిరుణాలకు సాయి లోకేష్‌కు ఆహ్వానం



**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్ :** రాజంపేట మండలం ఊటుకూరు గ్రామం లోని శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తిరుణాల మహెూ త్సవాన్ని వచ్చే నెల 6,7,8వ తేదీలలో అత్యంత ఘనంగా నిర్వహించనున్న సంద ర్భంగా రాజంపేట బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కు ఊటుకూరుగ్రామస్తులు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా శనివారం సాయి లోకేష్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. తిరుణాల మహెూ త్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగు తుందని కావున తాము వచ్చి అమ్మవారి ఆశీర్వచనాలు పొందాలని ఉటుకూరు గ్రామస్తులు సాయి లోకేష్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బాలిశెట్టి నారాయణ, మల్లి శెట్టి శివ నారాయణ, తోట వెంకటేశ్వర్లు, కోడూరు సుబ్బు,ఉదయగిరి దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మీప్రసాద్ ను సత్కరించిన వడ్డెర మేధావుల ఫోరం

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఎ.పి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికైన ప్రముఖ వైద్యుడు సీనియర్ సివిల్ సర్జన్ లక్ష్మీప్రసాద్ ను ఆయన ఛాంబర్‌లో ఎ.పివడ్డెరమేధావులఫోరంకన్వీనర్ కె.జీవానందం ఆధ్వర్యంలో ఎన్.ఆర్.ఐ విభాగం అధ్యక్షుడుదేరంగులసిద్దు సత్కరించారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ అన్నమయ్యజిల్లాలో ప్రభుత్వ ఉన్నతాధి కారులుగా సమర్థవంతమైన బడుగు, బలహీన, అణగారిన వర్గాల బిడ్డలుండడం గర్వకార ణమని అన్నారు. డాక్టర్‌లోని నాయకత్వ లక్షణాలను గుర్తించి అన్నమయ్య జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఆయన్ను నియమించిన ఎ.పి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకత్వానికి ఎ.పి వడెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలోసి.పి.ఐవిశ్వనాథ నాయక్‌వడ్డెరమేధావులఫోరంఎన్.ఆర్.ఐ విభాగంఉపాధ్యక్షుడు నంద్యాల వెంకట్రమణ టిడిపిఎస్టీసెల్అధ్యక్షుడురెడ్డీనాయక్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ మండపం ప్రారంభం



**కలకడ, మేజర్‌న్యూస్:** పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కళ్యాణ మండపం ప్రారంభించినట్లు శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం మండలంలోని స్థానిక దేవళంపేట వెలసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయానికి అనుసంధానంగా నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే అంగరంగ వైభవంగా ప్రారంభించినట్లు తెలిపారు. వేద పండితుల మంత్ర ఘోష మధ్య మేళా తాళాలతో శ్రీ వల్లి సుబ్రహ్మణ్యం స్వాముల కల్యాణోత్స వాన్ని ఉభయదారులైన రాళ్లపల్లి సురేంద్ర, రాళ్లపల్లి స్వరూప వారి కుమార్తె లిపికా చౌదరి, కుమారుడు లలిత్ ప్రణవ్, కళ్యాణోత్సవంలో పాల్గొని అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కళ్యాణోత్సవాన్ని స్థానిక ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లు భక్తులు మరియు పాల్గొని కనులారా విన్నంగా ఉంచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో పేదలైన ధనికులైన వివాహం చేసుకోవడానికి ఎక్కడ గాని కళ్యాణమండపం లేకపోవడం వల్ల ఇతర ఊర్లలో ఉన్న కళ్యాణ మండపాలలో వివాహాలు జరుపుకునే దుస్థితి ఉండేదని, ప్రస్తుతం కళ్యాణ మండపం నిర్మించడంతో కలకడలో సైతం కళ్యాణ మండపం ఉంది అనడానికి సందేహం వాళ్ళదని తెలిపారు. కల్యాణ మండపం నిర్మాణానికి సహకరించిన దాత రాళ్లపల్లి సురేందర్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. మంచి పనులు కార్యక్రమాలు నిర్వహించడానికి ఇలాంటి దాతలు భవిష్యత్తులో ముందుకు రావాలని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కళ్యాణ మండపం నిర్మాణానికి సుమారు ఒక కోటి 20 లక్షలు ఖర్చు అయిందని ఆలయ కమిటీ సభ్యులు మద్దిపట్ల వెంకటరమనాయుడు, తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఒకటవ తారీఖు నుండి డీలర్ల వద్దేరేషన్ పంపిణీ



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిట్వేలి తాసిల్దార్ మోహన్ కృష్ణ రేషన్ డీలర్లను సమావేశపరిచి జూన్ ఒకటవ తేదీ నుండి రేషన్ పంపిణీ రేషన్ షాపుల వద్దచేసే విధంగా ఆదేశాలు జారీ చేశాడు పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవ డంతో పాటు బియ్యం కోసం వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకూడ దని ఎక్కడ ప్రజల నుండి కంప్లైంట్ రాకూ డదని నిజాయితీతో నీతిగా పనిచేయాలని ఆయన వారికి తెలియజేశారు ఒకటవ తేదీ నుండి 15వ తేదీ వరకు రేషన్ బియ్యం పంపిణీ జరగాలని ప్రజలకు అందుబాటులో ఉండాలనిరేషన్ డీలర్లు కోరారు ఎన్ఫోర్స్మెంట్ డిటి శ్రీనివాసులు మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రభుత్వఆదేశాలను కచ్చితంగా పాటించాలని వినియోగదారు లను ఎక్కడ కూడా ఇబ్బంది పెట్టవద్దనిఅందరికీరేషన్ అందేలాగా డీలర్లు ప్రయత్నంచేయాలనిఆయనకోరారు ఎక్కడైనా సమస్యలుఉన్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు ఉంటాయిఅన్నారు ఈ కార్యక్రమం లో రేషన్ డీలర్లు వీఆర్వోలు, వీఆర్ఏలుపాల్గొన్నారు

## వైసిపి పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి. వీరనాగిరెడ్డి నియామకం

**వీరబల్లి, మేజర్‌న్యూస్** : వీరబల్లి మండల వైసీపీ నాయకులు గాలివీటి వీరనాగిరెడ్డి వైసీపీ పార్టీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమితులైన సందర్భంగా రాజ్యసభ సభ్యులు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు ఎంపీ మేడా రఘునాథ రెడ్డిని హైదరాబాద్ నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని మేడా.రఘునాథ రెడ్డి తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త వేణుగోపాల్ రాజు పాల్గొన్నారు.



## శ్రీ మారెమ్మ,శ్రీ కాళికాదేవి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని మాచిరెడ్డిగారిపల్లె పంచాయతీ మిట్ట బిడికి సమీపంలో పింఛా ప్రాజెక్టు కుడి కాలువ ప్రక్కన వెలసిన ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం తిరునాళ్ళ ఉత్సవాలలో భాగంగా ఆలయంలోని శ్రీ మారెమ్మ, శ్రీకాళికాదేవి అమ్మవార్లను శుద్ధి చేసి అభిషేక పూజలు చేయి పట్టు వస్త్రాలతో , ఆభరణాలతో, గజ పూల మాలలు,నిమ్మకాయల దండలతో అలంకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులచే అమ్మవార్లకు కుంకుమార్చనలు చేయించి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఆ పాఠశాలలో వంటశాల తీరు ఇంతేనా



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం జిల్లాలోనే ప్రముఖ పాఠశాలగా గుర్తింపు పొందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్వేల్ నందు వంటశాల పరిస్థితి చూస్తే ఎవరికైనా బాదేస్తుంది రాబోవు వర్షాకాలంలో అక్కడ వంట చేయా లంటే వంట చేసే వ్యక్తులకు ఇబ్బంది కరంగా ఉంటుంది అనేకసార్లు ప్రభుత్వ అధి కారుల దృష్టికి సమస్య తీసుకో పోయి నప్పటికీ కూడా ప్రయోజనం లేకుండా పోతు ంది పిల్లలు ఆహారం తీసుకునేటప్పుడు చెట్ల కిందనే కూర్చుని తీసుకోవడం బాధాకరం అనీ ప్రజలు చర్చించుకుం టున్నారు కచ్చితంగా పాఠశాలలో డైనింగ్ హాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రుల డిమాండ్ సౌకర్యాలు విద్యార్థులకు అనుకూ లంగా లేవని ప్రజల ఆవేదన పాఠశాల అధ్యాపక బృందం మరియు యాజమాన్యం కలిసి వంటశాలకు తాత్కాలిక మరమ్మతులు చేసినప్పటికీ ఇటీవల గాలి ఎక్కువ రావడం వలనవంటశాల పరిస్థితి తిరిగి మాములు స్థితికిరావడం జరిగింది ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు వంటశాల మరమ్మతులకు పూర్తిస్థాయి నిధులు కేటాయించి విద్యార్థులకు న్యాయం చేస్తారని ప్రజలు విన్నవించుకుంటున్నారు

# ఉపాధి పనులు తనిఖీలు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** కడపాయపల్లె,టక్కోలు గ్రామాలలో జరు గుతున్న ఉపాధి పనులను పిడి ఆదిశేషారెడ్డి ఆకస్మిక తనిఖీ చేపట్టారు మం డలంలోని కడపాయపల్లె,టక్కోలు గ్రామాలలో ఉపాధి హామీ, కూలీలు పనులు చేపడుతున్న, నీటి గుంతలు, రైతుల గుంతల పనులు ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు ఈ సందర్భంగా పిడి ఆదిశేషారెడ్డిమాట్లాడుతూ,టక్కోలు ఎద చెరువులో కూలీలు చేపడుతున్న నీటి గుం తలు పనులు రైతులకు ఎంతో లాభ సాటిగా ఉంటుందని వాతా వరణం లో పెను మార్పు లు వల్ల సంభవించే వర్షాల కారణంగా నీటి గుంతలో నీరు నిల్వ వల్ల రైతుల బోర్లకు నీటి శాతం పెరుగుతుందని వన్యప్రాణులకు త్రాగునీరుపుష్కలంగా ఉంటాయని తెలిపారు ఉపాధి హామీ కూలీలకు పనులు కల్పించిన ప్రదేశాలలోనిర్దేశించినకొలతలప్రకారం పను లుచేస్తేరోజువారికూలీరెట్టింపుగా పడు తుం దిఅని తెలిపారుఉపాధిహామీ ఏపీవో నర సిం హులు, ఫీల్డ్అసిస్టెంట్లు,కూలీలు పాల్గొన్నారు



## సైనిక్ స్కూల్‌కి ఎంపికైన మండల విద్యార్థిని



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** మండలంలోని కోటిరెడ్డిగారి పల్లె వద్ద గల గిజుభాయి బాలభవన్ నందు చదువుతున్న మలిగివారిపల్లికి చెందిన కరుణాకర్ రెడ్డి,సునీతల కుమార్తె జి.మైథిలి సైనిక్ ప్రవేశ పరీక్షలు సత్తాచాటి ర్యాంకును కైవసం చేసుకుంది. దీంతో సైనిక్ స్కూల్ నందు ప్రవేశానికి అర్హత సాధించింది. ఈసందర్భంగాఎంఈఓలు రెడ్డి శేఖర్,భీమేశ్వరా చారిలు మాట్లాడుతూ మండల విద్యార్థిని సైనిక్ పాఠశాలకు ఎంపిక కావడం శుభ సూచకమన్నారు. గిజుభాయి బాలభవన్ యాజమాన్యం,విద్యార్థుల కృషిని కొనియాడారు. సదరు విద్యార్థిని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిం చారు. సైనిక్ పాఠశాలకు ఎంపికైన మైథిలిని మండలంలోని ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందించారు.

## పసల నిహిత్ కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నేటి దినపత్రిక ఇన్చార్జి కిరణ్ కుమార్



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు పట్టణ పరిధిలోని స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం నేతివారి పల్లికి చెందిన పసల సాయిప్రతాప్ తనుజ ల మొదటి కుమారుడు లిటిల్ మాస్టర్ పసల నిహిత్ కృష్ణ జన్మదిన వేడుకలుఅంగరంగవైభవంగా నిర్వహిం చారు. ఈచిన్నారికిపుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలకు హాజరైన అతిథులకు ఆత్మీయులకు బంధువులకు చిన్నారి నానమ్మ జ్యోతి ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మొదటగా లిటిల్మాస్టర్పసలనిహిత్ కృష్ణ తల్లిదండ్రులు చిన్నారి చేత కేక్ కట్ చేయించి విచ్చేసిన ఆత్మీయులకు పంచి పెట్టడం జరిగింది. అనంతరం విచ్చేసిన అతిధులు ఆత్మీయులు బంధువులు నాయకులు లిటిల్ మాస్టర్ కు ఆశీర్వచనాలు అందజేశారు. అంతేకాకుండా బంధువులుస్నేహితులుఆత్మీయులు అందరూ పాల్గొని బాబును ఆశీర్వదించడం జరిగినది.

## సానిపాయి ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ఆకేపాటి

**సుండుపల్లి మేజర్ న్యూస్ :** సుండుపల్లి, వీరబల్లి సరిహద్దులోని సానిపాయి మర్రిచెట్టు వద్దవెలసిఉన్న శ్రీ ప్రసన్న ఆంజ నేయస్వామి ని రాజంపేట శాసనసభ్యుడు జిల్లా అధ్య క్షుడు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి దర్శించు కున్నారు చిన్న గొల్లపల్లి సర్పంచ్ రామ జయచంద్ర తిరునాల ఉత్సవాలలో భాగంగా ఆంజనేయుని ఆలయం వద్ద అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలుఅభిషేకంలోనిర్వహించారు. అనం తరంఅన్నసంతర్పణపాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలోవీరబల్లిఎంపీపీగాలివీటి రాజేంద్రనాథ రెడ్డి పలు గ్రామాల సర్పంచులు వైసిపి నాయకులు భక్తులు పాల్గొన్నారు.



## భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీ పాలేటి గంగమ్మ

– నిస్సార్ అహ్మద్,జన్నే శేషా చలపతి నాయుడు,పసుపులేటి చలపతి కితాబు





**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** కోర్కెలు తీర్చే కల్పవల్లి,వరాలిచ్చే తల్లి చిప్పిలి శ్రీ పాలేటి గంగమ్మ అని వైకాపా మదనపల్లె నియో జకవర్గం సమన్వ యకర్త నిస్సార్ అహ్మద్,ఏపీ బీసీ కమిషన్ మెంబర్ జన్నే శేషా చలపతి నాయుడు,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతిలు కితాబునిచ్చారు. శనివారం మాజీ సైనికుడు మల్లికార్జున రెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం,విశేష పూజలు నిర్వహిం చారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిస్సార్ అహ్మద్,జన్నే శేషా చలపతి నాయుడు,పసుపులేటి చలపతిలు హాజరయ్యారు. ముందుగా వీరికి ఆలయ సాంప్రదాయాల మేరకు సన్మానించి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిప్పిలి పాలేటి గంగమ్మ ఆలయం అతి పురాతనమైందని,చిప్పిలి గ్రామదేవతగా పాలేటి గంగమ్మ ఎంతో మహిమ గలదన్నారు. అమ్మవారి ప్రాణప్రతిష్ట జరిగినప్పటినుండి ప్రతిరోజు విశేష పూజలు నిర్వహిస్తున్నారన్నారు. మతసామరస్యానికి ప్రతీకగా మదనపల్లి నిలుస్తోందన్నారు. ఇటీవల జరిగిన హనుమాన్ శోభాయాత్రను హిందూ,ముస్లిం సోదరులు కలిసి కట్టుగా దిగ్విజయంగా నిర్వహించడం ఇందుకు నిదర్శనమ న్నారు. హిందూ,ముస్లిం,క్రైస్తవ అన్ని పండుగలను ఐకమత్యంతో జరుపు కోవడం స్ఫూర్తిదాయకమన్నారు. చిప్పిలి పాలేటి గంగమ్మ ఆలయ అభి వృద్ధికి తమవంతు సహాయ,సహకారాలు అందిస్తామని, అమ్మవారి కృపాకటాక్షాలతోప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షిం చారు. అనం తరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్ర మంలోపొన్నిటీపాలెంమాజీసర్పంచ్మల్లిరెడ్డి,అనంతమునిశేఖర్ ,కౌన్సి లర్ఈశ్వర్నాయక్,కోళ్లబైలుయువనాయకులు అనిల్ కుమార్ రెడ్డి,కేజే మండి యజమాని ఖాజాపీర్, కొత్తపల్లి మహేష్,న్యాయవాది ఆనంద్ యాదవ్,అంకిశెట్టిపల్లి శరత్ రెడ్డి,చిప్పిలి వేణుగోపాల్ రెడ్డి, వెంకటేష్, శారదారెడ్డి,నాగమణి,ఆలయచైర్మన్విశ్వనాథ్రెడ్డి, వెంకట్ర మణారెడ్డి, చిన్న,మాజీసైనికులు మల్లికార్జున రెడ్డి,శివారెడ్డి, బయ్యారెడ్డి, ఓబుల్ రెడ్డి పసుపులేటి వరప్రసాద్,బండి అమర,రజిని కుమార్, చరణ్, సాయికుమార్,శ్రీకాంత్,నవీన్,నరసింహులు,నూరుల్లా పాల్గొన్నారు.

## జూన్ 1 నుండి పాత విధానంలోనే రేషన్ సరకులు పంపిణీ

– కార్డుదారులకు డీలర్లు అందుబాటులో ఉండాలి – మదనపల్లి తహసీల్దార్ ధనుంజయులు వెల్లడి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** జూన్ 1వ తేదీ నుండి పాత విధానంలోనే రేషన్ షాప్ డీలర్లు ద్వారా నిత్యావసర సరకులు పంపిణి చేయడం జరుగుతుందని మదనపల్లి మండల తహసీల్దార్ ధనుం జయులు స్పష్టం చేశారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంపైన ఇప్పటికే డీలర్లు అందరితో సమావేశం నిర్వహించి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింద న్నారు. డీలర్లు షాపులో కార్డుదారులకు అందుబాటులో ఉండి సకా లంలో నిత్యావసర సరకులు పంపిణి చేయా లన్నారు. ఇకపై కార్డు దారులు బియ్యం,



సరకులు రేషన్ షాపుల్లోనే తీసు కోవాలని కోరారు. మదనపల్లి పట్టణం రూరల్ నందు మొత్తం 101 రేషన్ షాపులు ఉన్నాయని వివరించారు. ప్రతి చౌక దుకాణంలో ప్రతి నెలా 1 నుండి 15వ తేదీ వరకు పంపిణి జరుగుతుందన్నారు. అలాగే ఉదయం 8 నుండి 12 వరకు,సాయంత్రం 4 నుండి 8 వరకు సరకులు పంపిణి చేయాలన్నారు. ఖాళీ సమయంలో ఇంట్లో ఎవ్వరు లేని 65 ఏళ్ల పైబడిన వృద్ధులకు ,వికలాంగులకు మాత్రం డీలర్లే వారి ఇంటి వద్దకు నిత్యావసరసరకులు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిటి పిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

# పట్టణంలో ప్రైవేట్ ఆసుపత్రుల దోపిడీని అరికట్టాలి

– జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి – బీవైఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పునీత్ డిమాండ్



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మదనపల్లి పట్టణంలోని పలు ప్రవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న నిలువు దోపిడీని అరికట్టి ప్రజలకు న్యాయం బహుజన యువసేన (బీవైఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు పునీత్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు బహుజన్ యువసేన (బివైఎస్) ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రవేట్, కార్పొరేట్ ప్రభుత్వ హాస్పిటల్లో జరుగుతున్న అన్యాయాలు అరాచకాలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రవేట్ కార్పొరేట్ మరియు ప్రభుత్వ ఆసు పత్రిలో ప్రజలను నిలువుగా దోపిడీ చేస్తున్నారని,అన్ని మతాలవారు చేతులెత్తి మొక్కే దేవుడు డాక్టర్లేనని,దేవుడు లాంటి డాక్టర్లు ప్రజలకు సేవ చేయాల్సింది పోయి,క్యాష్ చేసుకుంటూ వైద్యాన్ని ఒక వ్యాపారంగా మార్చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మదనపల్లిలో కొన్ని ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్ యాజమాన్యం అయితే బెంగళూరు, చెన్నై నగరాల్లోని ఆసుపత్రులకు మించి డబ్బులు వసూలు చేస్తూ బిల్స్,డిస్చార్జ్ సమ్మరీలు ఇవ్వమంటే ఇవ్వడానికి నిరాకరిస్తూ ప్రశ్నించిన వారిని దూషించిన సంఘటనలు సైతం గతంలో జరిగాయన్నారు. ముఖ్యంగా జిల్లా హోదా కలిగిన మదనపల్లెలో రాత్రి 10 గంటలు దాటితే ప్రజలకు అడ్మిషన్లు గానీ,వైద్య చికిత్స గాని దొరకపోవడం మదన పల్లి ప్రజల దౌర్భాగ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది ప్రవేట్ ఆసుపత్రి వారు 24 అవర్స్ సర్వీస్ బోర్డులని పెట్టుకుని హాస్పిటల్ నిర్వహిస్తూ రాత్రి పది గంటల సమయం దాటిన వెళ్తే డాక్టర్ లేరంటూ వేరే ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నారు. మరి అలాంటి పరిస్థితిలో 24 అవర్స్ సర్వీస్ అని ఎందుకు హాస్పిటల్ నిర్వహిం చాలని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందలేదని గవర్నమెంట్ ఆసుపత్రికి వెళ్తే,అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్ ఆ చికిత్సకు సంబంధించిన డాక్టర్లు లేరని, తిరుపతి,బెంగళూరుకు వెళ్లాలని రిఫర్ చేస్తూ చికిత్స అందించడం లేదని,అలాగే సరైన సమయంలో వైద్యం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు గతంలో జరిగాయన్నారు. వీటి గురించి అనేకసార్లు, ఎంతో మంది ఉన్నతాధికారులకు,మంత్రులకు ఫిర్యాదు చేసిన సంబంధిత వైద్య అధికారులు అవినీతి పాల్పడి, ఆసుపత్రి వారిపై చర్యలు తీసుకోవడం లేద న్నారు. మరీ ముఖ్యంగా చిన్నపిల్లల హాస్పిటల్స్ చిన్నపిల్లలు ఏ సమస్య మీదకు వెళ్ళినా కూడా ఐసీయూలో చేర్పించాలని తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురిచేసి వేలవేలు ఫీజులు గుంజుకుంటు న్నారన్నారు. ప్రవేట్ హాస్పిటల్స్ ఇలా ఉంటే గవర్నమెంట్ హాస్పిటల్స్లో వైద్యం చేయించు కోవడానికి వెళ్తే అధికారులు,వైద్యులు ఇక్కడ వాటికి సంబ ంధించిన డాక్టర్లు లేరని బయట ఉన్న ప్రైవేట్ డాక్టర్లతో కమిషన్లకు కుమ్మక్కై గవర్నమెంట్ ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను వీరే ప్రవేట్ హాస్పిటల్స్ కు తరలిస్తున్నారని, డాక్టర్లు లేక వైద్యం అందించకపోవడమే కాకుండా బయట హాస్పిటల్ కు పంపించడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కావున స్థానిక సబ్ కలెక్టర్ సంబంధించిన అధికారులు,ప్రజా సంఘాల నాయకులు మరియు ఎమ్మెల్యే అభ్యర్థులు వీటి గురించి ప్రశ్నించి పోరాటం చేసి ప్రజలకు న్యాయం చేయాలని,ఉన్నతాధికా రులు వీటిపైన చర్యలు తీసుకోని పక్షాన హాస్పిటల్ దగ్గరే పెద్ద ఎత్తున నిరసన కార్యక్ర మాలు చేపడతామని ఆయన హెచ్చరిం చారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ నియమ నిబం ధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షం లో బహుజన్ యువసేన వివోఎస్ తరఫున ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభి స్తామని పునీత్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలోబివై. ఎస్నాయకులు హరికృష్ణ, శ్రీనివాసులు,శశి కుమార్, జిలాని బాషా, వినయ్, మహేష్,కుమార్,ఉదయ్,షరీఫ్, శశి,దేవేష్, శాండీ,బాలు, సాదిక్,హరి,సోము,మురళి,వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభానికి అల్లుకున్న తీగలు భయాందోళనలో ప్రజలు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం ప్రభుత్వ ఉద్యోగస్తులు తమ బాధ్యతలను కచ్చితంగా నిర్వహిస్తే సమస్యలు పరిష్కారం కావడానికి ఆస్కారం ఎక్కువ ఉంటుంది చిట్వేలి మండలంలో విద్యుత్ శాఖ పనితీరుపై విమర్శలు తీవ్ర స్థాయిలో ఉన్నాయి మండల స్థాయి అధికారి సమస్యలపై తక్షణమే స్పందించే తత్వం ఉన్నప్పటికీ కూడా గ్రామస్థాయి అధికారులు పనితీరుపైనే విమర్శలు ఎక్కువ ఉన్నాయి అంబేద్కర్ సర్కిల్ కు కూతవేటు దూరంలో లెవెన్ కె.వి విద్యుత్ లైన్ వెళుతున్న విద్యుత్ స్తంభానికి తీగల అల్లుకుపోయి దృశ్యం కనబడుతూ ఉన్నప్పటికీ కూడా విద్యుత్ స్తంభం చిట్వేలి రాపూర్ రోడ్డుకు పోయే రోడ్డు ప్రక్కన ఉంది అయినప్పటికీ అధికారులు తీగలను తొలగించకపోవడం వారి విధి నిర్వహణ పట్ల చిత్తశుద్ధిని తెలియజేస్తుంది తక్షణమే మండల స్థాయి అధికారి స్పందించి ఇలా విద్యుత్ లైన్లు లెవెన్ కె.వి వెళుతున్న స్తంభానికి తీగల తొలగించి ఆ ప్రాంతంలో ఎటువంటి ప్రమాదం లేకుండా చూడాలని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు



## జన్మదిన వేడుకలలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

**లకిరెడ్డిపల్లె మేజర్‌న్యూస్ :**
లక్కిరెడ్డిపల్లి మండలం,కుర్నూతల గ్రామం లోని శ్రీనివాస యాదవ్ మనవడి జన్మదిన వేడుకలలో రాయచోటినియోజకవర్గంటిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి శుక్రవారం పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలను తెలుసుకున్నారు కార్యకర్తలతోమాట్లాడుతూమెనీ మహానాడుకు ప్రతి కార్యకర్త పాల్గొనాలని నాయకులకు సూచనలు ఇచ్చారు మహానాడు విజయవంతం చేయాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీరామాలయం నిర్మాణానికి 50 సిమెంట్ బస్తాలు వితరణ

– నారా లోకేష్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు సురేష్ యాదవ్





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :**
తంబళ్లపల్లి నియో జకవర్గం, పీటీఎం మం డలం,బూర్లపల్లి పంచాయతీ, మండ్లవారిపల్లి ప్రజలు శ్రీరాముల వారి గుడి నిర్మాణం చేపట్టారు.ఆలయ నిర్మాణానికి తనవంతు సహకారంగా శనివారం నారా లోకేష్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు సురేష్ యాదవ్ 50 సిమెంట్ బస్తాలు అందజేశారు.ఈ సందర్భంగా లోకేష్ యాదవ్ మాట్లాడుతూ ఆలయాలు భారతీయ సంస్కృతి, సాంప్రదా యాలకు నిదర్శన మన్నారు. శ్రీరాముడు చూపిన ధర్మ మార్గంలో ప్రజలు నడవాల న్నారు.ప్రజలందరిపై శ్రీసీతారాముల వారి ఆశీస్సులు ఉండాలని ఆయన ఆకాంక్షిం చారు.ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులో తనవంతు సహాయ,సహకారాలు అంది స్తానని స్పష్టం చేశారు.ఆలయం నిర్మాణానికి 50 సిమెంట్ బస్తాలు వితరణ చేసిన లోకేష్ యాదవ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## కడపలో జరిగే మహానాడును విజయవంతం చేయండి

– లోకేష్ యువసేన వ్యవస్థాపకులు కంచర్ల చింటు పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** ఈ నెల 27,28,29వ తేదీలలో కడపలో జరగబోయే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని లోకేష్ యువసేన వ్యవస్థాపకుడు కంచర్ల చింటు పిలుపునిచ్చారు.శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చింటూ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలకు అసలు సిసలైన పండుగ మహానాడు అన్నారు.ఈ ఏడాది రాయలసీమ జిల్లాల్లో ఒకటైన కడపలో మహానాడు పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు.ఈ మహానాడుకు అధిక సంఖ్యలో టిడిపి శ్రేణులు తరలివచ్చి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీఎల్ రెడ్డప్ప,దామోదర్ నాయుడు,కొగురినరేంద్ర,కంచర్లబాబీ, బద్రి, వెంకటస్వామి, రామచంద్ర ,రమణ, సాయి ప్రకాష్,శేఖర,చక్రపాణిపాల్గొన్నారు

# రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన వైసిపి నాయకులు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :**
రైల్వేకోడూరు టౌన్ నరసరాంపేట గుంజన నది పరివాహక ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గోశాల దేవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ భాషా గుంజన నది పరివాహక ప్రాంతానికి ప్రొటెక్షన్ వాల్ రక్షణ గోడ నిర్మాణము కొరకు రిలే నిరాహార దీక్ష దీక్షకు సంఘీభావం తెలిపిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైసీపీ నాయకులు కోడూరు సర్పంచ్ బుడిగి శివయ్య ,వైసీపీ పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, వైసీపీ రంగ నాయ కులపేట ఇన్చార్జి ఎనమల రత్నయ్య, వైసీపీ ఎంపీటీసీ ఎస్ఏ అబ్దుల్ రౌఫ్ ,వార్డు సభ్యులు ఇరగబోయిన నాగేశ్వర యాదవ్ ,ఆజాద్ ,వైసీపీ బీసీ కార్యదర్శి కొర్లగుంట శివశంకర్ సంఘీభావం తెలిపారు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రేషన్ కార్డులు మంజూరు చేయాలి

– ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి – ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోరేపల్లి రామచంద్రయ్య




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో మున్సిపాలిటీ,మరియు కార్పొరేషన్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులకు రేషన్ కార్డులు మంజూరు చేసి,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మదనపల్లి చలపతి రావు కాలనీలో ఉన్న పారిశుద్ధ్య పర్మినెంట్ కార్మికుల కోటర్స్ శిథిలావస్థకు చేరుకున్నాయని తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోరేపల్లి రామచంద్రయ్య కోరారు.శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం మస్తాన్ అద్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి హాజరైన రామచంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఔట్ సోర్సింగులో 3 లక్షల మంది ఉద్యోగులు పలు రకాల సేవలు అందిస్తున్నారని,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించి ఎటువంటి సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేందుకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా అవకాశం కల్పించాలని, పథకాలన్నీ వర్తించేటట్లు చర్యలు చేపట్టవలసిందిగా కోరారు.పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.డెత్ సిక్ మరియు ఆప్కాస్ ద్వారా రిటైర్మెంట్ చేసిన కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు.డైలీ వేజెస్ పారిశుద్ధ్య కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరారు.12వ పిఆర్సి కమిటీని వెంటనే నియమించాలని మున్సిపల్ కార్మికులకు 1615 అమలుచేయాలనికోరారు.ఔట్ సోర్సింగ్ కార్మికులకు పిఎఫ్ ఈయస్ఐ సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నర్సింహులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తోపు కృష్ణప్ప,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్,మున్సిపల్వర్కర్స్యూనియన్నాయకులు మస్తాన్,నారాయణ,పోతులప్ప,సంజీవ,ఏఐటీయూసీనాయకులుముబారక్ తిరుమల దేవా,వాసు,చలపతినాయుడు,ఇంద్రాణి,సాంబశివనాయక్ పాల్గొన్నారు.

## వెలుగు చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :**
చార్టెడ్ అకౌంటెంట్ కె.యస్.యస్ ప్రసాద్ మనుమడు దేశ్ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని వెలుగు ప్రత్యేక పాఠశాల వృద్ధాశ్ర మంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శనివారం మదనపల్లి మండలం,కోళ్లబైలు పంచాయతీ, అమ్మ చెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థకు ప్రారంభం నుండి ఎంతో సేవలందిస్తున్న చార్టెడ్ అకౌంటెంట్ కె.యస్.యస్ ప్రసాద్ వారి కుటుంబ సమేతంగా విచ్చేసి వెలుగు చిన్నారులను,వృద్ధులను ప్రేమతో పలకరించారు.తన కుమార్తె హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్న పవిత్ర మరియు శ్రీరాంల కుమారుడు దేశ్ జన్మదినాన్ని పురస్కరించుకుంటూ వెలుగు చిన్నారులకు,వృద్దులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలో చార్టెడ్ అకౌంటెంట్ కెయస్యస్ ప్రసాద్ కుటుంబ సభ్యులు ప్రవీణ,వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి,వెలుగు ప్రిన్సిపాల్ పి.లీనా కుమారి,వెలుగు సిబ్బంది,పిల్లలు మరియు వృద్దులు పాల్గొన్నారు



# మహానాడుకు వెళ్లే టిడిపి నాయకులు, కార్యకర్తలకు గువ్వల చెరువులో భోజన వసతి ఏర్పాట్లు

- లక్షమంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు - ఏర్పాట్లు పక్కాగా, పకడ్బందీగా ఉండాలి - రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి




**రామాపురం, మేజర్‌న్యూస్:** ఈనెల 27,28,29 తేదీలలో కడపలో జరిగే మహానాడు సందర్భంగా రాయచోటి ప్రాంతం నుంచి వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలు దాదాపు లక్ష మంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం గువ్వలచెరువు ప్రాంతంలో భోజన వసతులకు సంబంధించి ఏర్పాట్లను మంత్రి మండి పల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమానికి మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు, పుంగనూరు, కుప్పం, పలమనేరు, చిత్తూరు, తదితర నియోజకవర్గాల నుంచి లక్ష మంది పైచిలుకు టిడిపి కుటుంబ సభ్యులు మహానాడుకు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. వీరందరికీ భోజన వసతులు పక్కాగా పకడ్బందీగా ఉండాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు. వాహన పార్కింగ్‌కు సంబంధించి ప్రత్యేక స్థలం కేటాయించాలన్నారు. మొదటి సారిగా కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని టిడిపి నాయకులు కార్యకర్తలు మరింత ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా మంత్రివర్యులు తెలిపారు.



# పేదరిక నిర్మూలనకు అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





**చిన్నమండెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించి పేదరికం లేని సమాజాన్ని నిర్మించేందుకు విశేష కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం చిన్నమండెం మండలం బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పేదలకు సంక్షేమ పథకాలు అందక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనే వారిని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిజమైన పేదలను గుర్తించి వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. త్వరలో అర్హులకు నూతన పెన్షన్లు, ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను పేదలందరూ సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. దీంతో బాధితులు మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రికి మినీ మహానాడులో అర్జీలు సమర్పించిన ప్రజలు

బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించిన మంత్రి



**గాలివీడు, మేజర్‌న్యూస్ :** గాలివీడు మండలంలో శనివారం నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమం సందర్భంగా మండల ప్రజలు పలు సమస్యలపై మంత్రికి అర్జీలు సమర్పించారు. అర్జీలన్నీ స్వీకరించిన మంత్రివర్యులు అప్పటికప్పుడే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలు పరిష్కరించడం జరిగింది. దీంతో అర్జీదారులు మంత్రిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** ఓ గుర్తు చేయని వాహనం ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని పరసతోపు పంచాయతీ పరిధిలో వెలుగు చూసింది. మండలంలోని పరసతోపు పంచాయతీ ఏటిగడ్డ పల్లెకు చెందిన లక్ష్మీనారాయణ(58) దినసరి కూలితో జీవనం. శనివారం రాత్రి 8:30గంటల ప్రాంతంలో ఇంటి నుండి భోజనం చేసి మామిడి కాయల తోపులో కాపుల నిమిత్తం ఇంటి నుండి బయలుదేరాడు. తంబళ్లపల్లె మొలకలచెరువు ప్రధాన రహదారిలో లక్ష్మీనారాయణ వెళుతుండగా గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొని మృత్యువాత పడ్డాడు. తలకు బలమైన గాయం కావడంతో మృతి చెందాడని స్థానికులు చెప్తున్నారు. లక్ష్మీనారాయణకు ఇరువురు భార్యలు భర్త మృతితో తమను పోషించే నాథుడు కరువయ్యాడని బోరున విలపించారు. తంబళ్లపల్లె పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేస్తున్నారు.

# జీవన శైలిలో యోగా ఒక భాగం కావాలి



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే మోహన్ ఆధ్వర్యంలో జరుగుతున్న యోగ ఆంధ్ర శిక్షణ కార్యక్రమాలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం జరిగిన యోగ ఆంధ్ర శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలకు శిక్షణ ఇచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ అయిన ఎన్సిసి అధికారి పసుపుల రాజశేఖర్ మాట్లాడుతూ యోగా సాధన ద్వారా ఏకాగ్రత ను పెంచి, అలసట ఆందోళన ఒత్తిడలను తగ్గిస్తాయని , శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి , ఆరోగ్యంగా జీవించడానికి కార్యక్రమం లో వివిధ రకాల యోగ ఆసనాలను పాల్గొన్న వారికి సాధన చేపించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిసి సిడిపిఓ ఈ. నిర్మల జ్యోతి, ఎండిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు ఐసిడిఎస్ సూపర్వైజర్లు జి. సురేఖరాణి,ఆర్ వసుంధరమ్మ,పి.బి. విశాలాక్షి, అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది ఎంపీడీవో ఆఫీస్ అటెండర్ కరిముల్లా పాల్గొన్నారు.


## విలేఖరులు కావలెను

18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.

నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్

8897594213, 9515583664